:: " శ్రీమద్భగవద్గీత " - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (05.01.2021)

**01.** పల్లవి : మత్స్య కూర్మ వరాహ మనుష్య సింహ వామనా ।
యిచ్చ రామ రామ రామ హితబుద్ధి కలికీ ॥ ॥ మత్స్య ॥

**02.** చరణం : నన్నుగావు కేశవ నారాయణ మాధవ ।
మన్నించు గోవింద విష్ణు మధుసూదన ।
వన్నెల త్రివిక్రమ వామనా శ్రీధరా ।
సన్నుతించే హృషికేశ సారెకు పద్మనాభ ॥ ॥ మత్స్య ॥

**03.** చరణం : కంటిమి దామోదర సంకరుషణ వాసుదేవ ।
అంటేజాలు ప్రద్యుమ్నుడా అనిరుద్ధుడా ।
తొంటే పురుషోత్తమ అథోక్షజ నారసింహమా ।
జంటవాయకు మచ్యుత జనార్దన ॥ ॥ మత్స్య ॥

**04.** చరణం : మొక్కేము ఉపేంద్ర హరి మోహన శ్రీకృష్ణరాయ ।
యెక్కితి శ్రీ వేంకట మిందిరానాథ ।
ఇక్కువ నీ నామములు ఇవియే నా జపములు ।
చక్కగా నీ దాసులము సర్వేశ అనంత ॥ ॥ మత్స్య ॥

\- - -